నవంబర్ 23, 2002

నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతా - నివాస వ్యక్తులకు సదుపాయం ఎ.పి.(డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం.53 (నవంబర్ 23, 2002).

భారతీయ రిజర్వు బ్యాంకు

విదేశీ మారక నియంత్రణ శాఖ

కేంద్ర కార్యాలయం

ముంబాయి - 400 001

ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం. 53

విదేశీ మారకంలో అధికృత డీలర్లందరికీ

మహాశయా,

**నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతా**

**నివాసి వ్యక్తులకు సదుపాయం**

అధికృత డీలర్‌లను 2002, నవంబర్1 నాటి ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం.37 ను గమనించమని కోరడమైంది. దీని ప్రకారం, ప్రభుత్వ ప్రకటన ప్రచురణ అయ్యేవరకు, నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతాలను తెరవడానికి తాము స్వీకరించిన అభ్యర్థనలను, తమ సిఫార్సులతో భారతీయ రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలకు అధీకృత డీలర్‌లు పంపవలసి ఉంటుంది.

2. కరెన్సీ నోట్లు, బ్యాంకు నోట్లు, ట్రావెలర్స్ చెక్కుల రూపంలో సంపాదించిన విదేశీ మారకంతో నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతాను, భారతదేశంలోని అధికృత డీలర్ దగ్గర తెరవడానికీ, ఉంచడానికీ, నిర్వహించడానికీ భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తికి అనుమతిస్తూ 2000, మే 3 నాటి తన ప్రకటన సం.ఎఫ్ఇఎమ్ఎ.10/2000-ఆర్‌బి ని సవరిస్తూ రిజర్వు బ్యాంకు నవంబర్ 1, 2002 ప్రకటన సం. ఎఫ్ఇఎమ్ఎ.74/2002- ఆర్‌బి ని జారీ చేసింది.

3. తదనుగుణంగా పైన పేర్కొన్న ప్రకటన ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్‌సం. 37 లో నిర్ణయించిన షరతులూ, నిబంధనలకూ లోబడి భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తికి అలాంటి

ఖాతా తెరిచి, ఉంచి, నిర్వహించడం అధికృత డీలర్‌ల పని.

4. నవంబర్ 1, 2002 నాటి ప్రకటన సం.ఎఫ్‌ఇఎమ్ఎ.74/2002-ఆర్‌బి లో సూచించినట్లుగా మే 3, 2000 నాటి ప్రకటన సం.ఎఫ్‌ఇఎమ్ఎ.10/2000-ఆర్‌బి లో అవసరమైన మార్పులు చేయవలసి ఉంటుంది.

5. సర్క్యులర్ లోని అంశాలను తమకు సంబంధించిన విభాగాల దృష్టికి అధికృత డీలర్‌లు తీసుకు వెళ్లాలి.

6. విదేశీ మారకం నిర్వహణ చట్టం, 1999 (42 ఆఫ్ 1999) లోని సెక్షన్ 10(4), సెక్షన్ 11(1) ల పరిధిలో ఈ సర్క్యులర్‌లోని ఆదేశాలను జారీ చేయడమైంది.

మీ విధేయులు

(గ్రేస్ కోషీ)

చీఫ్ జనరల్ మేనేజర్

---

నవంబర్ 01, 2002

భారతీయ రిజర్వు బ్యాంకు

(విదేశీ మారక నియంత్రణ శాఖ)

కేంద్ర కార్యాలయం

ముంబాయి

ప్రకటన సం.ఎఫ్‌ఇఎమ్ఎ.74/2002-ఆర్‌బి.

**విదేశీ మారకం నిర్వహణ (భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తికి విదేశీ కరెన్సీ ఖాతాలు**

విదేశీ మారకం నిర్వహణ చట్టం 1999 (42 ఆఫ్ 1999) లోని సెక్షన్ 9కి చెందిన క్లాజు (బి) మరియు సెక్షన్ 47 లోని సబ్ సెక్షన్ (2) కు చెందిన క్లాజు (ఇ) ద్వారా మరియు ప్రకటన మే 3, 2000 నాటి సం.ఎఫ్‌ఇఎమ్ఎ. 10/2000-ఆర్‌బి, పాక్షిక సవరణ ద్వారా తనకు సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని భారతీయ రిజర్వు బ్యాంకు నిబంధనలు 2000 లో కింది సవరణలు చేసింది. అవి:

1. సంక్షిప్త నామం - ప్రారంభం

ఎ) ఈ నిబంధనలను విదేశీ మారకం నిర్వహణ (భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తి విదేశీ కరెన్సీ ఖాతాల) (అయిదో సవరణ) నిబంధనలు 2002 గా పేర్కొనడం జరుగుతుంది.

బి) అధికార గెజిట్‌లో ప్రచురించినప్పటి నుంచి ఇవి అమల్లోకి వస్తాయి.

2. నిబంధనల సవరణ

విదేశీ మారకం నియంత్రణ (భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తికి విదేశీ కరెన్సీ ఖాతాలు) నిబంధనలు, 2000 లో నిబంధన 5 తరువాత కింది నిబంధనను చేర్చవలసి ఉంటుంది. అది

'5-ఎ నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతాను తెరవడం, ఉంచడం, నిర్వహించడం'

1) భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తి కరెన్సీ నోట్లు, బ్యాంకు నోట్లు, ట్రావెలర్స్ చెక్కుల రూపంలో ఆర్జించిన విదేశీ మారకంలో నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతాగా ప్రసిద్ధమైన విదేశీ కరెన్సీ ఖాతాను భారతదేశంలోని అధికృత డీలర్ దగ్గర తెరవవచ్చు, ఉంచుకోవచ్చు, నిర్వహించుకోవచ్చు. అయితే కరెన్సీ నోట్లు, బ్యాంకు నోట్లు, ట్రావెలర్స్ చెక్కులు

ఎ) భారతదేశంలో చేసిన ఏదైనా వ్యాపారం నుంచి అలాంటి మరొకదాన్నుం చి అయినా సంపాదించకుండా, సేవలకు చేస్తున్న చెల్లింపు ద్వారా భారతదేశం వెలుపల ఎక్కడయినా సందర్శనలో ఉండగా ఆర్జించి ఉండాలి.

బి) చేసిన సేవలకు లేదా ఏదైనా న్యాయ సమ్మతమైన బాధ్యతను పరిష్కరించినందుకు గౌరవ పారితోషికం లేదా బహుమతిగా భారతదేశం సందర్శనలో ఉన్న, భారతదేశ నివాసి కాని ఎవరయినా వ్యక్తి నుంచి సంపాదించాలి. లేదా

సి) భారతదేశం వెలుపల ఏదయినా స్థలాన్ని సందర్శిస్తున్నప్పుడు గౌరవ పారితోషికం లేదా బహుమతి ద్వారా సంపాదించాలి. లేదా

డి) విదేశంలో ప్రయాణం చేయడానికి అధీకృత వ్యక్తి నుంచి అతను ఆర్జించిన విదేశీ మారకంలో ఖర్చు చేయని మొత్తాన్ని ప్రతిబింబిస్తుంది.

2) ఖాతాకు చేసే డెబిట్‌లు, విదేశీ మారకం నియంత్రణ (కరెంట్ ఖాతా లావాదేవీలు) నియమావళి 2000లోని నిబంధనల ప్రకారం కరెంటు ఖాతా లావాదేవీలకు, విదేశీ మారకం నిర్వహణ (అనుమతించదగిన మూలధన ఖాతా లావాదేవీల) నిబంధనలు 2000 కింద అనుమతించదగిన మూలధన ఖాతా లావాదేవికి చేసే చెల్లింపులుగా ఉండాలి.

3) ఖాతాను కరెంట్ ఖాతా రూపంలో నిర్వహించాలి. దీనికి వడ్డీ ఉండదు.

4) ఖాతాలో నిల్వలకు సంబంధించి గరిష్ఠ పరిమితి ఉండదు."

సంతకం

(కె.జె. ఉదేశి)

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్